91

(1)

# నిమ్నజాత్యుద్ధరణ ప్రథమ సభ.

OFFICE OF THE REGISTRAR ... REGISTERED 27 APR 1916 MADRAS.

ఆహ్వానసంఘాధ్యక్షులగు

మ. రా. రా. శ్రీ

బొమ్మిరెడ్డిపల్లి గంగరాజుపంతులు బి. యే. బి. యల్ గారి

## స్వాగతోపన్యాసము.

గుడివాడ. 24-4-16.

S.No: 1056

Acc.No: 27968

మంజువాణీప్రెస్, ఏలూరు.

1916

OFFICE OF THE REGISTRAR
27 APR 1916
MADRAS.

ఆర్యులారా!

నేనుయీపట్టణ వాస్తవ్యుడను కానప్పటికి నన్ను ఆ హ్వానసంఘఅధ్యక్షునిగా యేర్పరిచినందులకు యీసభయేర్ప రిచినవారికి కృతజ్ఞుడనై యున్నాను. యీసభకు బహుదూరమునుండివచ్చి శ్రమకోర్చుకొనియున్న మీకందరకు ప్రేమతోను, విధేయతతోను స్వాగతమిచ్చుచున్నాను. మీరందరును మానవసేవయందు అత్యంతభక్తి కలవారై యుండి కష్టములకోర్చి యిప్పటివరకును యీగ్రామమునందు యుండినందులకు వందనములు చేయుచున్నాను.

ఆర్యులారా! ఈసభఅపూర్వమయినది. ఈరాజధానియందు జిల్లాసభలతోకూడ యిట్టిసభను జరుపుటకిదియే ప్రారంభమని నాయభిప్రాయము. నేడుమనమిచట సమావేశమయినది రిక్తోపన్యాసవిషయమైకాదు. సంతోషకరముగా ప్రొద్దుపుచ్చుటకునుకాదు. నిన్నుజాత్యుద్ధరణముగూర్చి పాటుపడువారందరును త్రికరణశుద్ధిగా గ్రహించిన మొదటి హంశము యేమనగా ప్రతిమనుజుడును తనకంటె హీనదశలోనుండి పైకిలేచుటకు దార్ఢ్యములేక పడియున్నతోడి దేశీయులకు చేయిసాచి పయికిలేవనెత్తుట ముఖ్యమయినవిధియై యున్నది. హిందూసంఘములోనికి కాలక్రమమున చేరుకొనిన కొన్నిదురాచారముల వలన హిందువులలో కొందరిహీనపదవి పాలయిరి. ప్రప్రథమమున హిందువులందరు నాలుగువర్ణములుగా విభజింప బడినట్లు తెలుసుకొనుటకు వేద

ములుదక్క మనకితర సాధనము లేవియు లేవు. ఇప్పుడు మన దేశంబున వేదార్థము గ్రహింపగలవారు అతిస్వల్పముగా నున్నారు. వేదవిదులు వేదమునందెక్కడను పంచమజాతి యనునది లేదని వక్కాణించిరి. మనుస్మృతి దశమోధ్యాయమునందు యీక్రిందిరీతినున్నట్లు యొకరు వ్రాయుచున్నారు.

'బ్రాహ్మణఃక్షత్రియోవైశ్యః త్రయోవర్ణద్విజాతయః
చతుర్థః యేకజాతిస్తు శూద్రా స్త్వతు పంచమః'

యీహంశమును నిరుద్ధభారత గ్రంథకర్తలు యీక్రిందిరీతిని వ్రాయుచున్నారు.

ఉ. భారతవర్షమందు ఘనపండితులై
స్మృతికర్తమండలిక్ బేరువహించినట్టి మను
వేద్విజ బాహుజవైశ్యశూద్రులక్
వారలజాతులేకలవు, 'నాస్తితుపంచమ'
యంచుమున్నెని ధ్ధారణ జేసిచెప్పెను
గదా మరిదీనికి కేలతర్కముల్.

కాబట్టి పంచమజాతియనునది హిందూమతమునకు కేవలము విరుద్ధాంశమయియున్నదని తమకు విశదము కాగలదు. ఐనను ప్రస్తుతము మనదేశ స్థితిగతులనుబట్టి వేదార్థము మనకు స్వయముగా తెలియనందునను అవి తెలిసికొని చెప్పెడివారు అతిస్వల్పముగా యుండినందునను ఋషుల యాచారములు అంతరించిపోయినందున, స్వధర్మమెట్టిదియో మనము చేయదగిన దెద్దియో చేయకూడని



దెద్దియో తెలిసికొనుట బహుదుర్లభముగా నున్నది. అయినను ఆర్యసమాజమువారి గురువులలో నొకరువక్కాణించినట్లు శృతి, స్మృతులును, ఋషుల యాచారములును తెలియరానికాలమున స్వధర్మము ననుసరించి వర్తించుట మనకు విహితమని వేదములయందు చెప్పియున్నట్లు చెప్పిరి. స్వధర్మమేమో తెలిసికొనుట కష్టమయినదికాదు. ఇతరులు మన కెప్పుడును యేదిచేయవలయునని మనము కోరుచుందుమో అట్టిదియే మనము సర్వదా యితరులకు చేయుట మనధర్మమని మన మెరుంగవలయు. మనుష్యుని పరివర్తనకు సహాయము చేయువిషయములలో నిది అగ్రగణ్యమయినది అనుటకు సందేహములేదు. మనస్వధర్మమునుబట్టి మనము పంచముల నేవిధముగా చూడవలయునో తెలుసుకొనుట ఆవశ్యకమయిన హంశమయి యున్నది. స్వధర్మమును పరిశీలించిన యీసందేహము వెంటనే విడిపోగలదు. అది ఎట్లన నీవే యొకపంచముడవనుకొనుము. అప్పుడు యితరులు నిన్నే విధముగా చూడవలయునని యనుకొందువు? వారు నిన్ను మనుష్యమాత్రునిగా చూడవలయు ననియు, నీకష్టములలోనుండి యితరులు నిన్ను పయికి తీయవలయుననియు సర్వదా కోరుచుందువు. ప్రస్తుతము మనదేశంబున నిమ్నజాత్యుద్ధరణమునుగురించి సాధారణముగా భిన్నభిప్రాయములు లేవు. అయినప్పటికి ఇదివరలో హిందూసంఘమందేర్పడియున్న కట్టుబాట్లను మార్చు

టకు ప్రియత్నించుట సంఘమునకు శ్రేయోదాయకముగా నుండదనియు, యూరపుదేశపుసంఘములలో యిట్టిమార్పులను ప్రవేశపెట్టుటకు ప్రయత్నించినందున దేశములలో అనగత్యమయిన కల్లోలము లనేకములు పుట్టినవనియు మన దేశములో నిప్పటివరకు యేర్పడియున్న వర్ణాశ్రమములు మొదలగు వానివలన దేశమునకు కొంతలాభమున్నదనియు కావున అట్టివర్ణముల మార్చుటకు ప్రియత్నింపరాదని కొందరి యభిప్రాయమయి యున్నది. అయితే యూరపు దేశమునకు సంబంధించినంతవరకు యీవాదములో కొంత వరకు నిజముకలదని నాయభిప్రాయము. యూరపువర్ణములకును హిందూదేశపు వర్ణములకును విశేషభేదము కలదు. మనదేశమున ప్రస్తుతపు ఆచారమునుబట్టి యెంతజ్ఞానవంతుడయినను యెంతధనికుడయినను, యెంతసదాచార సంపన్నుడయినను మాలవాడుగాని, మాదిగవాడుగాని అగ్రజాతులలో కలియుటకు మన మంగీకరింపము. యూరపుదేశములో కట్టుబాట్లు వేరు. ఎవనికుమారుడైనను, తల్లి యెట్టిదయినను, సుగుణసంపత్తికలవాడును, జ్ఞానవంతుడును, పయికివచ్చుటకు యేవిధమైన ఆటంకములును లేవు. హిందూ దేశమునందు యిట్టి హీనదశయందున్న వారిసంఖ్య అయిదుకోట్లు అనగా హిందూదేశపుసంఖ్యలో అరవవంతయి యున్నది. తలిమ్మాత్ర అయిదువంతులవారి స్వలాభము నిమిత్తము ఆరవవంతువారిని అన్యాయము



ను, బలాత్కారముగాను, అణగద్రొక్కియుంచుటకు వీరికేమయిన అధికారమున్నదా? అట్టి అధికారమును వీరికెవరిచ్చిరి? మనదేశమునందు మనము పంచములను పెట్టినన్ని బాధలు దక్షిణాఫ్రికాయందున్న హిందువులను యూరపునుండి వచ్చిన తెల్లవారు పెట్టుటలేదని లోకవిదితమయిన హంశమే. దక్షిణాఫ్రికాలోనున్న మన జాతీయులను యూరపువారు పెట్టు బాధలనుగూర్చి మనము అనేకవిధములుగా గవర్నమెంటువారికి తెలుపుచు చేసియుంటిమి. దక్షిణాఫ్రికాలోనున్న హిందువులను తెల్లదొరలు నడుచునట్టి మార్గములవెంబడి నడువనీయరట. దొరలు కూర్చుండెడి రయిలుబండ్లలో హిందువు లెక్కకూడదట. తెల్లదొరలుచేయు వ్యాపారములు హిందువులు చేయకూడదట. మనదేశమందు మనము పంచముల నెట్లు చూచుచున్నాము?

పంచములను యితరజాతులతో సమానముగా చూచుటకు యేవర్ణమువారును అంగీకరించరు. వ్యవసాయదార్లు తమకు చవుకగా కూలీలు దొరకరందురు, వైశ్యులు పూర్వాచారముల నతిక్రమించలేమందురు, క్షుద్రజాతులను తమతో సమానముగా చూచుటకు బ్రాహ్మణులంగీకరింపరు. ఈవాదనలన్నియు మిధ్యావాదనలును స్వార్థపరాయణులయభిప్రాయములుగాని న్యాయవాదములు కావు. ఈహంశమును శాంతముగా నాలోచించిన యెడల అయిదుకోట్లజనము

ను లాగద్రొక్కుటకు మనకు లేశమైనను హక్కుగాని, అధికారముగాని లేదని యెల్లరకు విదితమే. ఈపంచములను ప్రస్తుతపు క్షుద్రదశనుండి బయటికితీయుటవలన మీరుమానవజాతికి గొప్పమేలొనర్చిన వారగుదురు. ఆర్యావర్తములో హిందువుల స్నేహభావమును బలపరతురు. హిందూసంఘముయొక్క గొప్పలోపమునునివారించి పాశ్చాత్యదేశములనుండి వచ్చిన క్రైస్తవ గురువులనే వారిదయకు హిందువులలోగొందరు పాత్రులగుటకు నగత్యము లేకుండ జేయుదురు. ఇంతేకాక ప్రపంచమును ప్రస్తుతపు స్థితిలోవదలివేయుటవలన హిందూసంఘము బలహీనమగును. మరియు హిందువుల బాధలకోర్వజాలక అన్యమతములను స్వీకరింపవలసివచ్చిన ఏమానవుడును హిందువును స్నేహభావముతో చూడజాలడు. అట్టివారికి హిందువులు సహజవైరులుగా నుందురు. మనకుకష్టమైన ఈయుపార్థములను వరికించగా పంచములను వదలివేయుట కేవలము అవివేకము అనుచితము. ఈనిమ్నజాత్యోద్ధరణమున కోటిగుణితమగు లాభములు మనకు సమకూరును. ఇయ్యదియే మానవసేవ. అత్యంతమైన సంఘసంస్కరణ విద్యావిషయము మతలోపములను ఒక్కమారుగా నివారించునది. ఉత్కృష్టమైన రాజకీయాంశము భారతవర్షాభివృద్ధికి కూర్చినచిక్కు సమస్యలనన్నిటి నిమిషమాత్రమున నదృశ్యములుగా జేయును. వేయేల ఆర్యావర్తము నాశ్రయించియున్న యెల్ల బాధలనునివర్తించు పరమౌషధము.



పంచమునితో భుజించుటకు మనమంగీకరించిన దినముసుదినము. ఆసమయంబున హిందువులు మహమ్మదీయులు పార్శీకులు క్రైస్తవులు ఒకరినొకరు అత్యంతప్రేమాస్పదమైన భ్రాతృభావముతో గాఢాలింగనము గావించుటకెంతమాత్రము సంకోచించరు. ఇంతియకాదు మనతెల్లదొరలందున కంగీకరించినయెడల వారలను గూడా సోదరభావముతో కౌగలించుకొనుటకు భారతీయులందరు ఎదురుచూచుచుందురు.

ఆర్యులార, మనకు ప్రస్తుతాంశమేమన. పడియున్న క్షుద్రజాతులను లేవనెత్తుటకు తగినమార్గము నెవ్వియని విచారించుటయైయున్నది. మన పుణ్యావశముచే విశేషలోకానుభవముగలిగినట్టియు, స్వార్థత్యాగులును, నిర్మలాంతఃకరణతో మనప్రస్తుతవిషయాంశమునుగూర్చి తదేకనిష్ఠగా బహుకాలమునుండి పాటుపడుచున్నట్టియు, శ్రీయుత సింధిగారు మనకు సభాధ్యక్షులుగా లభించిరి.

వారుసంపాదించిన విశేషజ్ఞానమును వారికార్యదక్షతయును మనమీసభనుజయప్రదముగా నెరవేర్చుటకు తోడ్పడును. మనకు నూతనమార్గముల చూపుటకు వీరు తగినవారు. మనమనస్సులలోని ఉద్రేకమును ఉత్సాహమును బలపరచి మనభవిష్యత్ప్రయత్నముల ననివార్యముగా మనము నెరవేర్చుటకు సమర్థులనుగా జేయుదురు.

దేశీయమహాసభయు, రాష్ట్రీయమండ్రి సభలు ము

న్నగునవి మనము చేయదగు కార్యములనుగూర్చి తర్కించి దేశాభివృద్ధికి తోడ్పడుటకు వలయుపనుల నిర్ధారణచేయు తీర్మానములను స్థిరపర్చుచున్నవి. కొలదికాలమునుండి, ఈ సభలయందు సమావేశమగు ప్రతినిధులలో కార్య దక్షులు వరులును, చిరకాలమునుండి కార్యానుకూలమునకు వేచి యుండుటవలన విసికివేసారినవారలగు కొందరు ప్రముఖులను ఈ సభలుగావించురిక్త తీర్మానములతో తృప్తి జెందిని వారైరి. అట్టివారిని కొందరు అతివాదులని పేరుపెట్టిరి. వారలు తమ్మును జాతీయవాదులని పిలుచుకొనవారంభించిరి. మితవాదులు సభలయందు తీర్మానములు వ్రాసి ప్రభువులకు మహజర్లపై నిమహజరులు సమర్పించుటయే గాని కార్యనిర్వాహణమునకు సాధనములగు పనుల నెరవేర్చుట యందు పూనిక లేనివారనియు జాతీయవాదుల యభిప్రాయమైయుండెను. జాతీయవాదుల కార్యదీక్షయును, పూనికయును సంస్తవనీయమైనది. దేశీయమహాసభయందును ఇతరసభలయందును మన ప్రతినిధులుగావించు తీర్మానములు, చర్చలు నిష్ప్రయోజనములని మనుటకు నేనొప్పుకొనను. సభలయందు తీర్మానములు చేయవలయును. చేయదగిన కార్యమును చర్చించి నిర్ధారణ చేయవలయును. ఈ తీర్మానములను కార్యరూపముగా మార్చువారు కమిటీలుగా నేర్పడి పూనికతో పనిచేయ వలయును. మహాసభలలో సమావేశమగు ప్రతినిధులీకమిటీలలో నుండనక్కరలేదని నా



యభిప్రాయముగాదు. వారుచేయు పనిలో తీర్మానముతీర్చుట మొదటిభాగమును, తీర్మానములను కార్యములుగా నెరవేర్చుట రెండవభాగమును అయియున్నవి. దేశీయ మహాసభలోని గొప్పఉపన్యాసకులు మనకు తెలిపిన సంగతుల ఫలితమే యీనిమ్నజాత్యోద్ధరణ సంఘములుగా పరిణమించి నవనుటకు లేశమైనను సందేహము లేదు. కాని మనకు మాటలాడుటయందుగల శూరత్వము కార్య నిర్వాహణమందు గానిపించదు. ఇయ్యది మనకు నిరుత్సాహదాయకమైనట్లు కనుపించును. గాని మనము ఆశాభంగులమగుటకు అవసరములేదు. దేశీయమహాసభలలో మాట్లాడువారు కార్యాచరణపరులు కారని చెప్పు మతము నే నిచ్చగించను. ఈ ఖండనపనులను నేనొక చిన్నిప్రశ్న నడుగవలెననియున్నది. అదియేమన, ‘మీరుమీయంతట యెందు చేత కార్యాచరణకు సమకట్టరు? ఇతరులను ఖండించుటమాత్రము మీపనియా?’

కార్యాచరణకు మూల సాధనములలో మొదటిది ధనసహాయ్యము. తగినధనములభించుట కష్టమైనపని. ఈవిషయమున నాకు కొంచెము అనుభవముగలదు. మనదేశీయులు దేశకార్యములకు ధనసహాయ్యము చేయరనుమాట నిజమైనదికాదు. కార్యమునకు పూనుకొను వారు శుద్ధాంతఃకరణతోను, దీక్షతోను, స్వలాభమును మాత్రమే అపేక్షించక దేశసేవను ముందుంచుకుని వర్తించిన యెడల మన దేశీయులు తమకష్టార్జితమునగల సంచులమూతులను విప్పుట

కు తగినఔదార్యముగలవారని నాకుగట్టినమ్మకముగలదు.
అది నాస్వానుభవమువలన నేను ఒత్తి చెప్పగలను. బీదల
కొరకు అనేకులు పాఠశాలలనుస్థాపించి కొలదికాలములో
నే నిష్కారణముగా, నిరుత్సాహులయి పూనికచెడినవార
యి పనిచేయుట మానినందున పాఠశాలలంతరించెను. మ
రియొకప్రక్కను దేశపరిశ్రమల వృద్ధికొరకు పనిచేయువా
రేమిజేసిరో చూడుడు. దక్షిణహిందూదేశమునతూత్తుకు
డియందు స్థాపించబడిన స్వదేశీఓడలసంఘముగతి యేమా
యెను. దేశమంతటను స్థాపించబడి సబ్బుబిళ్ళల ఫాక్టొరీలు
పెనసళ్ళఫాక్టొరీలు, గ్లాసుఫ్యాక్టొరీలు మున్నగునవి యిప్పు
డే స్థితిలోనున్నవి. ఇవియన్నియు జయప్రదములుగాకుండు
టకు కారణమేమి? ప్రజలకు తగిన అభిమానములేక కాదు.
ఇవి బయలుదేరదీసినవారు పూర్తియైన అనుభవము లేనివా
రును పనియందుకొంతవరకు పూనికలేనివారును [illegible]నందు
న నిష్ప్రయోజనములయ్యెను.

దేశాభివృద్ధియందు మీకు త్రికరణశుద్ధియైనకోరిక ఉ
న్న యెడల పూనిక, పట్టుదల యనునవి మీకు కులదేవతలు
కావలెను. కావున పూనిక, పట్టుదలలముందరధనచిక్కులు
అంతర్ధానమగును. ధనము సమకూర్చిన తరువాత దానిని
అనుకూలముగా ఖర్చు చేయుటకు సామర్థ్యముతో పనిచే
యు జనసహాయ్యముకావలెను. ఇదికూడా విశేష కష్టమ
యిన హంశముకాదు. పాఠశాలలవిషయములో తగిన ఉ



పాధ్యాయులను సంపాదించుట ఉత్కృష్టమైనకార్యము. అ
ట్టివారు ప్రస్తుతము సులభముగా లభించరు. పాఠశాలల
యందు చదువను వ్రాయను కొంచెముగణితము నేర్పుట మా
త్రిముతో తృప్తిజెందరాదు. చిన్నతరగతులలో నున్నప్పు
డే సదాచారములను నీతిని పిల్లలకు కరపవలయును. ఆకా
లమందే మనుష్యుని ప్రవర్తన నిర్ధారణయగును. ఈ విష
యములనుగూర్చిన యావత్తు సంగతుల చర్చను మనమున
భయందు ప్రశిడెంటుగారిద్వారా యేర్పరుచుకొనవచ్చును.

నేనొక ముఖ్యమైన హంశమునుగూర్చి చెప్పుటమర
చితిని. మన ఆంధ్రిదేశమందు ఇతరప్రజలు ముట్టుకొనుట
కయినను సమీపించుటకయినను ఆచారములంగీకరించనివా
రు రెండుతెగలవారయి యున్నారు వారు మాల మాదిగ
లు. గడచినజవాఖాలెఖ్ఖ ప్రకారము వారిసంఖ్య 23, 19,
298 మొత్తముజనాఖా 16:0,00:00 ఆంధ్రదేశములో బా
హుళ్యమైన వర్ణము కాపులు. వారు 26,70,000 గలరు,
పంచములు బాహుళ్యమందు వీరితరువాత వత్తురు. ఆంధ్రి
దేశమున 4,60,000 మాత్రము బ్రాహ్మణులు గలరు. వా
రు తక్కినజనముకంటె యెక్కువ తెలివితేటలుగలవారును
ఈదేశముయొక్క ఖావివృద్ధికి ముఖ్యాధారమై యున్నార
ని అందరియభిప్రాయమై యున్నది. అతిస్వల్పసంఖ్యగల
బ్రాహ్మణులు మహోపకారముచేయుటకు సమర్థులై యుం
డగా ఇంతబాహుళ్యమైన తెగను క్షుద్రపదవిలోనుంచుట వి

వేకమా, అవివేకమా! భారతవర్షమున ఈ క్షుద్రజాతివారు 5,00,00,000 జనముగలదు. అనగా మొత్తముజనాభాలో వీరు 6 వ వంతు అయియున్నారు. యీ ఆరవవంతు నీనీచదశలోనుంచి మిగిలినవారు ఘనపదవిచెందుట సాధ్యమా? వీరిని కుక్కలకన్న నీచముగా చూచుట మనకు శ్రేయోదాయకమా? వీరిని మనుష్యమాత్రులగానైనను చూచుటకు ప్రయత్నించుట మనకు విధికాదా! తోడిమానవులగు ఇంతవిశేషజనమును శాశ్వతముగా కష్టపరంపరలపాలు చేసి తల యెత్తకుండ త్రొక్కిపట్టియుంచుట మనకు సిగ్గులచేటు గాదా? అగ్రజాతులవారగు బ్రహ్మ క్షత్రియ, వైశ్య, శూద్రులలోనెవరయినను ఈ పంచములను సమీపించి వీరిని ముట్టుకున్న యెడల సచేలస్నానముజేసినగాని తమ గృహహములోనికి వారలను రానీయరు.

ఓ, భారతమాతా! మమ్ముల నీ దురవస్థనుండి కాపాడుదువుగాత.